నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**రక్షణ రంగ ఎగుమతులు**

భారత రక్షణ రంగ ఎగుమతులు మునుపెన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరాయి.
2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ ఎగుమతుల విలువ రూ.21,083 కోట్లు.
గడిచిన 10 సంవత్సరాల్లో రక్షణ రంగ ఎగుమతులు 31 రెట్లు పెరిగాయి.
ప్రైవేట్ సంస్థలకు చెందిన రక్షణ రంగ ఎగుమతుల వాటా 60 శాతం ఉంది.

nipuna
Every Wednesday Free Supplement
10 ఏప్రిల్ 2024
పేజీలు 8



## రోజులు ప్రత్యేకతలు

**ఏప్రిల్ 5**




- ఏటా ఏప్రిల్ 5న మారిటైం డేగా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఈ రోజు ఇతివృత్తం 'భవిష్యత్తు ప్రయాణం భద్రత ప్రథమం'. ఇదే రోజున ఇంటర్నేషనల్ డే ఆఫ్ కన్‌సైన్స్ డేగా కూడా పాటిస్తారు. అంటే అంతర్జాతీయ మనస్సాక్షి రోజుగా చెప్పుకోవచ్చు. ఈ ఏడాది ఇతివృత్తం 'ప్రేమ, ఆత్మబోధానుసారంతో శాంతి, ప్రేమలను పెంపొందించాలి'.

**ఏప్రిల్ 4**

- గనులకు సంబంధించి అంతర్జాతీయ అవగాహన రోజును ఏప్రిల్ 4న నిర్వహిస్తారు.


**ఏప్రిల్ 3**



- భారత్‌కు చెందిన రాకేశ్ శర్మ 1984లో ఏప్రిల్ 3న అంతరిక్ష యానం చేశారు. ఈ ఘనతను దక్కించుకున్న తొలి భారతీయుడు ఆయన. సోయుజ్ టీ-11 అనే అంతరిక్ష నౌక ద్వారా ఆయన ప్రయాణించారు.

## అంతర్జాతీయం

**దక్షిణ కొరియా**



- అణుశక్తి సంలీనంలో దక్షిణ కొరియా కొత్త విజయాన్ని సాధించింది. ఆ దేశానికి చెందిన కొరియా సూపర్ కండక్టింగ్ తొకమక్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సంస్థ దీన్ని చేపట్టింది. ఈ ప్రయోగంలో సూర్యుడి కోర్ వద్ద ఉండే ఉష్ణోగ్రత కంటే ఏడు రెట్ల ఎక్కువ ఉష్ణోగ్రతను ఉత్పత్తి చేసింది.

**ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం**

- ప్రపంచంలో విడుదలవుతున్న మొత్తం హరిత వాయు ఉద్గారాల్లో 21 శాతం భవనాలు, నిర్మాణ రంగం వల్ల ఏటా వస్తున్నాయని ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ఒక నివేదికలో పేర్కొంది. గ్లోబల్ అలయన్స్ ఫర్ బిల్డింగ్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ అనే సంస్థ ద్వారా కలిసి ఈ నివేదికను రూపొందించింది. అలాగే భారత్‌లో భవన నిర్మాణాల ద్వారా 40 శాతం కార్బన్ డై ఆక్సైడ్ విడుదలవుతుందని ఇందులో వెల్లడించారు.

**వలసలకు సంబంధించిన నివేదిక**

- వలసదారుల్లో ఎక్కువ మంది సంఘర్షణ ఉన్న దేశాల నుంచి వస్తున్న వారే ఉన్నారని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐవోఎం) ఒక నివేదికను ఇచ్చింది. వలస వెళ్తున్న ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ దేశానికి చెందిన వారే ఉంటారని పేర్కొంది. 'తప్పిపోయిన వలసల ప్రాజెక్ట్' అనే ఒక నివేదిక ఆధారంగా పలు అంశాలను వెల్లడించింది. ఐవోఎం అనే సంస్థ జెనీవా కేంద్రంగా పనిచేస్తుంది. ఇందులో 175 దేశాలకు సభ్యత్వం ఉంది.

**ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ**

- అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సర ముగింపు వేడుకలను ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ నిర్వహించింది. భారత్ ప్రతిపాదన మేరకు 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి పేర్కొంది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు తృణధాన్యాలను ప్రోత్సహించాలని సూచించింది. వీటిని 'గ్లోబల్ సూపర్ ఫుడ్'గా అభివర్ణించింది.

**జర్మనీ**

- గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని ఏప్రిల్ 1 నుంచి చట్టబద్ధం చేస్తూ జర్మనీ నిర్ణయం తీసుకుంది. అయితే పరిమితులు విధించారు. 18 సంవత్సరాలు దాటిన వాళ్లు మాత్రమే దీన్ని వినియోగించాలి. వాళ్లకు కూడా కేవలం 25 గ్రాముల వరకు మాత్రమే అనుమతిస్తారు. అలాగే ప్రతి ఇంటికి కేవలం 3 గంజాయి మొక్కలను పెంచుకునేందుకు మాత్రమే అనుమతి ఇస్తారు.

**భారత్-నేపాల్**

- సంస్కృత భాష, ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించాలని భారత్, నేపాల్ ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఏటా సంస్కృత సదస్సు నిర్వహణ, సంస్కృత విద్యా కేంద్రాలు, గురుకులాల ఏర్పాటు, శిక్షణ తదితరాలను చేపట్టనున్నారు. గురుకులాలకు అలాగే గ్రంథాలయాలకు సాయం చేసేందుకు ఢిల్లీలోని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం అంగీకరించింది.

**నాటో**

- దీని పూర్తి రూపం నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక కూటమి. దీన్ని ఏర్పాటు చేసి ఈ ఏడాదితో 75 సంవత్సరాలు ముగిసింది. దీన్ని 1949, ఏప్రిల్ 4న ఏర్పాటు చేశారు. ఈ కూటమి ప్రధాన కేంద్రం బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో ఉంది. దీనికి సెక్రటరీ జనరల్‌గా జెన్స్ స్టోల్టెన్ బర్గ్ వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఈ కూటమిలో స్వీడన్, ఫిన్‌లాండ్ చేరాయి. ఈ కూటమిలో దేశాలన్నీ యూరప్, ఉత్తర అమెరికా ఖండంలోనివే.



**సైబర్ స్లేవరీ**

- కాంబోడియాలో 'సైబర్-స్లేవరీ (సైబర్ బానిసత్వం)'లో చిక్కుకుపోయిన 75 మంది భారతీయులను భారత రాయబార కార్యాలయం రక్షించింది. సైబర్ స్లేవరీ అనేది మానవ అక్రమ రవాణా కిందకు వస్తుంది. డిజిటల్ పరంగా మానవ వనరుల దోపిడీ ఉంటుంది. ఉద్యోగావకాశాల పేరుతో ఆశ చూపి ఆన్‌లైన్ స్కామర్స్‌గా మారుస్తారు.

## జాతీయం

**క్యాన్సర్‌కు చికిత్స**



- క్యాన్సర్‌ను అరికట్టేందుకు భారతదేశంలో తొలిసారిగా జీన్ థెరపీ సెల్‌ను ఐఐటీ బాంబే అందుబాటులోకి తెచ్చింది. దీన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 4న ప్రారంభించారు. క్యాన్సర్‌తో బాధ పడుతున్న రోగిలోని టీ-సెల్స్‌ను సేకరించి, ప్రయోగశాలలో మార్పులు చేస్తారు. క్యాన్సర్ కణాలపై దాడి చేసేలా రూపొందిస్తారు. సీఏఆర్ అంటే పూర్తి రూపం- కైమెరిక్ యాంటీజెన్ రిసెప్టార్.

**జీఐ ట్యాగ్**

- దేశ వ్యాప్తంగా ఏక కాలంలో 60 ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ దక్కింది. ఇంత పెద్ద సంఖ్యలో ఈ గుర్తింపు రావడం ఇదే ప్రథమం. అస్సాం, ఉత్తరప్రదేశ్, త్రిపుర, మేఘలయా తదితర రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తులు ఇందులో ఉన్నాయి. ఇప్పటి వరకు భారత్‌కు చెందిన మొత్తం 635 ఉత్పత్తులు ఈ జాబితాలో ఉన్నాయి. తొలిసారిగా ఈ జాబితాలో చోటు దక్కిన భారత ఉత్పత్తి డార్జిలింగ్ టీ, తెలంగాణ ప్రాంతం నుంచి భూదాన్ పోచంపల్లికి చెందిన ఇక్కత్ చీరకు ఈ ఘనత దక్కింది.

**గగన్‌శక్తి-2024**

- భారత వైమానిక దళం గగన్‌శక్తి-2024ను ప్రదర్శిస్తుంది. ఏప్రిల్ 1న ఇది ప్రారంభమయ్యింది. 10న ముగుస్తుంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఉన్న పోఖ్రాన్ ఫైరింగ్ క్షేత్రంలో ఈ విన్యాసాలు కొనసాగుతున్నాయి.

**అటామిక్ గడియారాలు**

- అన్ని డిజిటల్ పరికరాల్లో ఏకరూపకత సమయం ఉండేందుకు అటామిక్ గడియారాలను ప్రవేశపెట్టాలని భారత్ నిర్ణయించింది. జాతీయ భద్రతతో పాటు ఏకరూపకత కూడా దీనివల్ల సాధ్యమవుతుంది. పరమాణు గడియారాలు అత్యంత కచ్చితత్వంతో కూడుకున్నవి. 1955లో వీటిని లూయిస్ ఎస్సెన్ కనుగొన్నాడు. పరమాణువుతో క్వార్ట్జ క్రిస్టల్‌ను కలపడం ద్వారా డోలనాలు చెందుతూ ఉంటుంది. భారత్‌లో ఈ పరమాణు గడియారాలను సీఎస్ఐఆర్-ఎన్‌పీఎల్ నిర్వహిస్తుంది. వీటిని భువనేశ్వర్, జైపూర్, హైదరాబాద్‌లలో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ తరహా గడియారాలు ఫరిదాబాద్, అహ్మదాబాద్‌లలో ఉన్నాయి. వినియోగదారుల మంత్రిత్వ శాఖ వీటి అమలు బాధ్యతను చేపట్టనుంది. ఒక దేశం ఒక సమయం విధానం ఈ ఏడాది జూన్ నుంచి అమల్లోకి రానుంది.

**మైసీజీహెచ్ఎస్**

- మైసీజీహెచ్ఎస్ అనే యాప్‌ను ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖమంత్రి ప్రారంభించారు. ఆరోగ్యానికి సంబంధించి ఇది ఒక ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న నమోదు పట్టిక. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య పథకాల సమాచారం కూడా ఇందులో నిక్షిప్తమై ఉంటుంది. జాతీయ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బృందంతో కలిసి దీన్ని అభివృద్ధి చేశాయి.



**ఎస్‌సీవోఆర్ఈఎస్**

- దీని పూర్తి రూపం- సెబీ కంప్లెయింట్ రిడ్రెస్ సిస్టమ్. స్కోర్స్-2ను స్టాక్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రారంభించింది. పెట్టుబడిదారుల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించింది ఇది. గతంలో ఉన్న విధానాల కంటే ఇది మేలైంది. ఫిర్యాదు చేసిన 21 పనిరోజుల్లో పరిష్కారం లభిస్తుంది.

**ద్రవ్య విధానం**

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ 7 శాతం వృద్ధి రేటును నమోదు చేయవచ్చని ఆర్‌బీఐ అభిప్రాయపడింది. సీపీఐ ద్రవ్యోల్బణం 4.5 శాతం ఉండొచ్చని పేర్కొంది. వరుసగా ఏడో సారి రెపోరేట్‌ను ఏ మాత్రం మార్చకుండా ఆర్‌బీఐ తన ద్రవ్య విధానాన్ని ప్రకటించింది.

తాజా విధానంలో ఉన్న వివిధ రేట్లు
నగదు నిల్వల నిష్పత్తి- 4.5%
చట్టబద్ధ ద్రవ్య నిష్పత్తి- 18%
రెపో రేట్- 4.5%
మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేట్- 6.75%
బ్యాంక్ రేట్- 6.75%
రివర్స్ రెపోరేట్- 3.35%

**ఐఐటీ-మెడిసిన్ ఫౌండేషన్**

- ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఐఐటీ-మెడిసిన్ శిక్షణ ఇవ్వనున్నారు. 2024-25 అకడమిక్ సంవత్సరం నుంచి ఇది అమల్లోకి రానుంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 54 విద్యా సంస్థల్లో పాఠాలు బోధిస్తారు. మొదట 54 కేంద్రాల్లో శిక్షణ ప్రారంభం కానుంది.

## తెలంగాణ

**నాణేలు**

- సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరిలోని బౌద్ధ క్షేత్రంలో జరిపిన తవ్వకాల్లో భారీ సంఖ్యలో సీసపు నాణేలు బయటపడ్డాయి. ఒకే చోట ఇంత పెద్ద మొత్తంలో నాణేలు దొరకడం దేశంలో ఇదే ప్రథమం. 3730 సీసపు నాణేలతో పాటు గాజు నమూనాలు, స్త్రీలు ధరించే నగల ఆకృతులు, అప్పట్లో పిల్లలు ఆడుకొనే బండిచక్రం వంటివి లభ్యమయ్యాయి.



**పునరుత్పాదక శక్తి వనరులు**

- తెలంగాణలో 78,327 మెగావాట్ల ఉత్పత్తికి సరిపడే వనరులు ఉన్నాయని, సంప్రదాయేతర ఇంధన వనరులపై కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నివేదిక పేర్కొంది. ఇందులో పవన విద్యుత్ 54,718 మెగావాట్లు సృష్టించవచ్చని పేర్కొంది. అలాగే సౌర విద్యుత్ 20,410 మెగావాట్లు, వ్యర్థాల నుంచి 1678 మెగావాట్లు, జలవిద్యుత్ రూపంలో 1404 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని, ప్రస్తుతం ఉత్పత్తి అవుతుంది కేవలం 5000 మెగావాట్లే అని పేర్కొంది.

**పెరిగిన వేతనం**



- ఉపాధి హామీ పథకం కింద చెల్లించే వేతనాలను కేంద్రం సవరించింది. తెలంగాణలో ఇది రూ.300 కానుంది. గతంతో పోలిస్తే రూ.28 పెరిగింది.

## సైన్స్ అండ్ టెక్నాలజీ

**ఓజోన్ పొర**

- గురు గ్రహానికి చెందిన కాలిస్టో అనే ఉపగ్రహ వ్యవస్థలో కూడా ఓజోన్ పొర ఉన్నట్లు శాస్త్రజ్ఞుల బృందం గుర్తించింది. ఈ బృందంలో భారత్‌కు చెందిన ఒక శాస్త్రవేత్త కూడా ఉన్నారు. గురు గ్రహానికి ఉన్న ఉపగ్రహాల్లో రెండో అతి పెద్దది కాలిస్టో. మొదటిది గనిమెడ్. అలాగే పాలపుంత సౌర వ్యవస్థలో మూడో అతిపెద్దది. ఇటలీ శాస్త్రవేత్త గెలీలియో గెలీలి కాలిస్టోను 1610లో కనుగొన్నారు.

**ఈవీఐ**

- ఈవీఐ అనేది ప్రపంచంలో తొలి భావోద్వేగ స్వరం. దీన్ని హ్యూమ్ అనే పరిశోధనశాల అభివృద్ధి చేసింది. సందర్భానుసారంగా స్వరాన్ని మార్చుతూ మాట్లాడగలిగే సామర్థ్యం దీనికి ఉంది.




## క్రీడలు

**జాతీయ ఖోఖో చాంపియన్‌షిప్**

- 56వ జాతీయ ఖోఖో చాంపియన్‌షిప్ 2023-24 మహారాష్ట్ర జట్టు గెలుచుకుంది. ఆ రాష్ట్రానికి చెందిన పురుషులు, మహిళల జట్లు విజయం సాధించాయి. ఈ పోటీలను ఢిల్లీలోని కర్నైయిల్ సింగ్ స్టేడియం, ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.




## వార్తల్లో వ్యక్తులు

**సందీప్‌జైన్**

- ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థకు అధ్యక్షుడిగా సందీప్‌జైన్ ఎన్నికయ్యారు. 2024-25 సంవత్సరానికి ఆయన బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

**సుమిన్వ తులుకా**



- సుమిన్వ తులుకా అనే మహిళను రిపబ్లిక్ ఆఫ్ కాంగో ప్రధానిగా ఆ దేశ అధ్యక్షుడు ఫెలిక్స్ శిస్కెడి నియమించారు. ఆమె ఆ దేశానికి తొలి మహిళా ప్రధాని.

**రాకేశ్ మోహన్**

- ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సలహా ప్యానెల్‌కు భారత్‌కు చెందిన రాకేశ్ మోహన్ ఎన్నికయ్యారు.

**వెంకటేశ్వరరావు**

- జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావుకు యువ శాస్త్రవేత్త అవార్డ్ దక్కింది. తెలంగాణ రాష్ట్ర అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంస్థ దీన్ని ప్రకటించింది. నానో టెక్నాలజీ విభాగంలో ఆయన ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

